క్లుప్తంగా

పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

ఖానాపురం : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ నుంచి ఆయా ప్రభుత్వ పాఠశాలలకు ఎంఈఓ రత్నమాల బుధవారం పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం సుధాకర్, ఎమ్మార్సీ సిబ్బంది శశిధర్, రాజేందర్, రజినితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న యూత్ సభ్యులు

చెన్నారావుపేట : మండలంలోని జల్లీ గ్రామానికి చెందిన సింగారపు ప్రదీప్ తండ్రి ఎలీషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన గణపతి యూత్ సభ్యులు రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షుడు తండ రమేష్, సభ్యులు మెండే విజేందర్, వంగపండ్ల పెద్ద రాజు, జంపాల వీరన్న, పొలిశెట్టి సతీష్, నూనె శ్రీనాథ్, పిల్లల వీరన్న, కాసాని రమేష్, ఇరుకుల రవి, తదితరులు ఉన్నారు.

మందుబాబుల వీరంగం



ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ రైతు వేదిక భవనంలో మందు బాబులు వీరంగం సృష్టించారు. మంగళవారం రాత్రి గుర్తు తెలియని కొందరు పూటుగా మద్యం తాగి ఖాళీ బాటిళ్లను రైతు వేదిక భవనంలో పగులగొట్టారు. బుధవారం ఉదయం విధులకు హాజరైన ఏఈఓ నాగరాణి రైతు వేదికలోకి వెళ్లగా మద్యం బాటిళ్లు పగులగొట్టి చిందరవందరగా ఉన్నాయి. ఈ సంఘటనపై పోలీసులకు తెలపడంతో ఎస్సై రఘుపతి అక్కడికి చేరుకొని పరిశీలించారు. గతంలో పలుమార్లు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నట్లు ఏఈఓ, ఎస్సై దృష్టికి తీసువెళ్లారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

బీజేపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాణాప్రతాప్‌రెడ్డి

నర్సంపేట/దుగ్గొండి : నరేంద్రమోదీ పాలనకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు నూతనకంటి శ్రీనివాస్, లింగాల బుచ్చయ్య బుధవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీలో చేరిన వారికి ఆ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అజ్మీరా కృష్ణవేణి, వడ్డేపల్లి నర్సింహరాములు, రేసు శ్రీనివాస్, కట్ల రామచంద్రారెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్, నర్సంపేట మండల అధ్యక్షుడు గంగిడి మహేందర్‌రెడ్డి, బుసాని రమేష్, బైరి పవన్‌కుమార్, శ్రావణ్, లింగన్న, సూత్రపు సరిత, హైమావతి పాల్గొన్నారు.

సన్మానం

రాయపర్తి(వర్ధన్నపేట) : కాకతీయ యూనివర్సిటీ జేఏసీ సభ్యుడిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం క్రియాశీలకంగా పని చేసినందుకు మంత్రుల చేతులమీదుగా సన్మానించినట్లు జక్కి శ్రీకాంత్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిట్టా రామచంద్రు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాగా బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. అనంతరం ఆర్థికసాయం అందించారు. ఐరెడ్డి ఎల్లారెడ్డి, గబ్బెట బాబు, చిర్ర శ్రీధర్, ఉల్లెంగుల యాదగిరి, బీరం వెంకట్‌రెడ్డి, తుమ్మ భూపాల్‌రెడ్డి, గూడెల్లి వెంకటయ్య, చిర్ర సామేల్, చిర్ర యాకయ్య, పిడుగు వెంకన్న, బండ యాదగిరి, సునీల్, రాజు, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: ప్రతిజ్ఞ చేయిస్తున్న జీపీ కార్యదర్శి రజిత



చెన్నారావుపేట: ప్రతిజ్ఞ చేస్తున్న ఈజీఎస్ కార్యాలయ అధికారులు



రాయపర్తి: కేశాపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



పర్యావరణ రక్షణకు పాటుపడాలి

పర్వతగిరి : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ అన్నారు. ఈ మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం మహిళా సంఘాలు, ఉపాధి హామీ కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా జూట్ బ్యాగులు, స్టీల్ వస్తువులు, క్లాత్ బ్యాగులను వాడాలని తెలిపారు. మొక్కలను పెంచడం, నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, సూపరింటెండెంట్, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి రఘు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించారు. ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీయూ మేనేజర్ హిమవర్షిణి రంజాతండా, పర్వతగిరి గ్రామాల్లో బీసీఐ మహిళా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకిలాబ్‌బాబు, శ్రీనివాస్, సుజాత, వేణు, రాజు, యాకయ్య, భద్రు, మౌనిక, వెంకటలక్ష్మి, కోమల, మమత, రైతులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో పర్యావరణ ర్యాలీ..

దుగ్గొండి : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం పర్యావరణ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సెంటర్‌లో మానవ హారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం కాకుండా కాపాడితేనే భవిష్యత్ తరాలకు జీవన మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

నెక్కొండ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం వల్ల పర్యావరణహిత జీవన శైలి అలవర్చుకోవాలన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతోపాటు పలువురు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జాకబ్, ఈసీ రజిత, టీఏలు యాకాంబ్రం, రజిత, కవిత, గ్రామ కార్యదర్శులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



దుగ్గొండి: వెంకటాపురంలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

ప్లాస్టిక్ వాడొద్దు: ఎంపీడీఓ గోవిందర్‌రావు

చెన్నారావుపేట : పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఎంపీడీఓ గోవిందరావు అన్నారు. ఈ మేరకు ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని గ్రామ పంచాయతీల్లో ప్లాస్టిక్ వాడొద్దని, మొక్కలు నాటి పెంచాలని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమాల్లో ఎంపీఓ శ్రీధర్ రాజు, ఏపీఓ అరుణ, ఏపీఎం ఈశ్వర్, ఈసీ కిషోర్, ఏఈఓ స్మిత, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లబెల్లిలో..

నల్లబెల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి రజిత అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కొండాపూర్‌లో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను వినియోగించవద్దని సూచించారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఈసీ రాజు, అంగన్‌వాడీ టీచర్లు అనీషా, ఆశవర్కర్ కళావతి, మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపురం : పర్యావరణ పరిరక్షణ సమాజంలోని ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఎఫ్ఆర్ఓ రవికిరణ్ అన్నారు. మండలంలోని పాకాలలో అటవీ శాఖ, స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు ప్లాస్టిక్ ఏరివేతను బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ జీవరాశి మనుగడ పర్యావరణ పరిరక్షణతోనే సాధ్యమన్నారు. ప్రకృతి కాలుష్యాల బారిన పడకుండా ఉండాలంటే మొక్కలు నాటడంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే మానవులతో పాటు జీవరాశి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగరాజు, ఎఫ్ఎస్ఓ మోహన్, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఎర్రబోయిన రాజశేఖర్, సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, సారంగం, ప్రకాశ్ ప్రశాంత్ కుమార్, హారిక, అరుణ, భారతి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.



సంగెం: గుంటూరుపల్లిలో..

సంగెం : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు తోడ్పాటునందించాలని నెహ్రూ యువకేంద్రం వలంటీర్ గాలి భిక్షపతి కోరారు. బుధవారం మండలంలోని గుంటూరుపల్లిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎ.సరిత, వికాస్‌యూత్ అధ్యక్షుడు వెల్దండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని కేశవాపురం, ఎర్రకుంట తండా, జింకురాం తండా గ్రామాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటర్‌షెడ్ ప్రోగ్రాంలో నిర్మించిన అమృత సరోవర్ కుంటలపై మొక్కలు నాటించినట్లు ప్రాజెక్ట్ అధికారి రమేశ్ తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులను నిషేధించడం వల్ల పర్యావరణాన్ని కాపాడినవారమవుతామన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా జూట్ బ్యాగులు వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా చెట్లను పెంచడం, నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సందీప్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నెక్కొండ: ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీఓ, సిబ్బంది



వర్ధన్నపేట : కదారిగూడెంలో..



ఖానాపురం: మొక్క నాటుతున్న అధికారులు

ప్రపంచ పర్యావరణ దినోత్సవం

రాయపర్తి(వర్ధన్నపేట) : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట పట్టణకేంద్రంతోపాటు కదారిగూడెంలో ర్యాలీ నిర్వహించారు. వర్ధన్నపేట పట్టణకేంద్రంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామారావు, సెర్ప్ సీసీ గోలి కొమురయ్య, వీఓఏలు తక్కళ్లపల్లి శోభ, పద్మావతి, రమ్య, ప్రవంతి, రమ, ఫీల్డ్‌అసిస్టెంట్ రేణుక, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు బేతి మాదవి, భాగ్యలక్ష్మి, భారతి, సుజాత, మహిళా సభ్యులు పాల్గొన్నారు. కదారిగూడెంలో ర్యాలీ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాంభూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు మదన్‌లాల్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తి గ్రామంలో సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీడబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ కొమ్ముల నవీన్, జీపీకార్యదర్శి కల్యాణి, ఫీల్డ్ వర్కర్లు పూర్ణిమ, మంజుల, మౌనిక, సిబ్బంది అక్బర్ పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు.



పర్వతగిరి : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



గీసుకొండ: ఎలుకుర్తిలో..



పర్వతగిరి: మొక్క నాటుతున్న ఎంపీడీఓ శంకర్



వర్ధన్నపేట : ప్రతిజ్ఞ చేస్తున్న సెర్ప్ ప్రతినిధులు

చర్య తీసుకోవాలి



కాట్రపల్లిలో ఆందోళన చేస్తున్న రైతులు

రాయపర్తి : దారిని ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని మండలంలోని కాట్రపల్లి రైతులు కోరారు. బుధవారం ధ్వంసం అయిన రహదారిపై గ్రామస్తులు, రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలోని బోనుకుంట చెరువు నుంచి పందిబండల వద్దకు రైతులు వెళ్లేందుకు ప్రభుత్వం రహదారిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ దారిని ఆనుకుని ఉన్న వ్యక్తులు అబ్బనాపురం సోమనర్సయ్య, మదనాచారిలు డోజర్ సహాయంతో ధ్వంసం చేసినట్లు తెలిపారు. రైతులు ఆ రహదారి గుండా వెళ్లకుండా పూర్తిగా ధ్వంసం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు, రైతులు గుమ్మడిరాజు శ్రీను, బెల్లి అశోక్, చెన్నబోయిన రాజు, మడిపెద్ది సమ్మయ్య, మోతె అంజయ్య, సిరికొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అభినందన



ఏజెంట్లను అభినందిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

రాయపర్తి(వర్ధన్నపేట) : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ కౌంటింగ్ ఏజెంట్లుగా టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పని చేసిన కౌంటింగ్ ఏజెంట్లను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 37 వేల మెజార్టీ ఇచ్చిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గాలివీఎద నేను గెలిచానని ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో అంతకుమించి అత్యధిక మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ వెంట వర్ధన్నపేట ప్రజలున్నారని నిరూపించారన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి



నర్సంపేట రూరల్ : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన నర్సంపేట మండలంలోని రాములు నాయక్ తండాలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం రాములు నాయక్ తండాకు చెందిన అజ్మీరా వీరు వ్యవసాయ పనులు ముగియగానే దుక్కిటెద్దును మేత కోసం వదిలిపెట్టాడు. దీంతో ఎద్దు మేత మేసుకుంటూ వెళ్లి సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందింది. వ్యవసాయ పనుల సమయం కావడంతో దుక్కిటెద్దు మృతిచెందడం తీరని లోటని బాధితుడు రోదిస్తూ తెలిపాడు. దుక్కిటెద్దు విలువ సుమారు రూ.లక్ష ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి

చెన్నారావుపేట : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. ఈ మేరకు మండలంలోని జల్లీ హైస్కూల్, శంకరం తండా ప్రాథమిక పాఠశాల, లింగగిరి, బీసీ కాలనీ, తోపనగడ్డ తండా, నాయికపోడు కాలనీ, చంద్రుతండా, ఎస్సీ కాలనీ, జీడిగడ్డ తండా, బాపునగర్ పాఠశాలలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మ ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. మరుగుదొడ్లు, తాగునీటి వసతి, కిచెన్ షెడ్, వాష్ బేసిన్ పనులు, విద్యుత్‌పనులలో పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోవిందరావు, మండల నోడల్ ఆఫీసర్ బి.సరళ, డీఈ రాజశేఖర్, నరేష్, హెచ్‌ఎంలు కట్టస్వామి, మహేందర్, భాస్కర్, శౌరీ, అనిల్, శ్రీనివాస్, రవి, భద్రు, పంచాయతీ కార్యదర్శులు మాలతీ, శ్రీనాథ్, సీఆర్‌పీ సంపత్, వీవోలు పాల్గొన్నారు.



నల్లాలను పరిశీలిస్తున్న బాలకృష్ణ

బీజేపీ నాయకుల సంబురాలు



నర్సంపేట : విజయోత్సవ సంబురాలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

నర్సంపేట : కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకోవడం, తెలంగాణలో బీజేపీ 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకోవడంతో నర్సంపేట పట్టణంలో బీజేపీ నాయకులు బుధవారం టపాసులు కాల్చి విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గ ప్రభారి అజ్మీరా కృష్ణవేణి, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, మహబూబాబాద్ పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు, కౌన్సిలర్లు జుర్రు రాజుయాదవ్, లూనావత్ కవిత వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి

చెన్నారావుపేట : నరేంద్ర మోదీతోనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని బీజేపీ జిల్లా కార్యదర్శి సంగెం శంకర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లిలో బుధవారం మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయబోతుండటంతో టపాసులు పేల్చి బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, ధర్మ, రాజు, సుమన్, హరిష్, మల్లేషం, కర్ణాకర్, ఎస్.రాజు తదితరులు ఉన్నారు.



చెన్నారావుపేట: నినాదాలు చేస్తున్న నాయకులు

పెద్దమ్మ బోనాలు ఒకేరోజు నిర్వహించాలి

- మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు దేవేందర్



పూజలు చేస్తున్న దేవేందర్, తదితరులు

చెన్నారావుపేట : పెద్దమ్మ బోనాల పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఒకే రోజు నిర్వహించాలని మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని జల్లీ గ్రామంలో బుధవారం పెద్దమ్మతల్లి బోనాల దశాబ్ది ఉత్సవాల్లో ఆయన పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పెద్దమ్మ తల్లి ఆశీర్వాదంతో రాష్ట్రమంతటా ఒకే రోజు బోనాలు నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద కాట కుమారస్వామి, యాట సుధాకర్, చెట్టబోయిన శ్రీను, మెపా రాష్ట్ర నాయకులు చెట్టబోయిన శ్రీనివాస్, దొంతరబోయిన నాగేష్, కుమారస్వామి, రాజు, అశోక్, రాంబాబు, శరత్, ప్రదీప్, కుల పెద్దలు, ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

దొంతి ఇలాకాలో పెరిగిన ఎంపీ ఓట్లు

- మెజార్టీ కోసం ఎమ్మెల్యే కృషి సఫలం
- బీఆర్‌ఎస్‌కు తగ్గి.. బీజేపీకి పెరిగిన ఓట్లు

అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి 47.81 శాతం పోలయ్యాయి. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు 55.53శాతం ఓట్లు పోలయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి కంటే బలరాం నాయక్‌కు అదనంగా 7.72శాతం ఓట్లు పెరిగాయి.



బలరాం నాయక్, మానుకోట ఎంపీ



మాధవరెడ్డి, ఎమ్మెల్యే

నర్సంపేట : పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన పోరిక బలరాం నాయక్‌కు నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ శాతం లభించడం వెనుక స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి కృషి ఉంది. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఉమ్మడి జిల్లాలోని నర్సంపేటతో పాటు ములుగు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటన్నింటికంటే నర్సంపేట నియోజకవర్గంలో బలరాం నాయక్‌కు ఎక్కువ ఓటు శాతం లభించడం విశేషం. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు పడే విధంగా కృషి చేసి మరోసారి తన ఆధిపత్యాన్ని చూపారు.

అసెంబ్లీ.. పార్లమెంట్ ఎన్నికల ఓట్లు ఇవి..

అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ పోలైన ఓట్లు 1,04,185, బలరాం నాయక్‌కు వచ్చిన ఓట్లు 1,00,339 ఓట్లు. దీంతో ఓటింగ్ శాతం పెరిగినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు పడిన ఓట్లు 85వేల 296ఓట్లు, పార్లమెంట్‌లో 45వేల 228, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన ఓట్లు 3వేల 92ఓట్లు, పార్లమెంట్‌లో 24వేల 123 ఓట్లు. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ది సుదర్శన్‌రెడ్డికి వచ్చిన ఓట్ల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కవితకు 40వేల 68ఓట్లు తక్కువ వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే 21వేల 31ఓట్లు ఎక్కువ బీజేపీకి వచ్చాయి. లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ శాతం నమోదు అయినప్పటికి కాంగ్రెస్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయి.

బాలవికాస సేవలు అభినందనీయం



నర్సంపేట రూరల్ : బాలవికాస సేవలు అభినందనీయమని నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి, బాలవికాస ప్రతినిధి సంపత్ అన్నారు. నర్సంపేట మండలంలోని రామవరం గ్రామంలో వాటర్‌ప్లాంట్ వార్షిక మహాసభ బుధవారం ప్లాంట్ అధ్యక్షుడు జినుకల రజనీకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో గ్రామాల్లో బాలవికాస వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తుందని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జినుకల నర్సింహారాములు, ఉపాధ్యక్షుడిగా జినుకుల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా జినుకుల రజనీకుమార్, సహాయ కార్యదర్శిగా జినుకల అశోక్, కమిటి సభ్యులుగా జినుకల రాంబాబు, విజేందర్, దండు రమాదేవి, కొడారి ప్రసన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.